పత్రికా ప్రకటన

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైటథాన్ బ్రాండ్ అంబాసిడర్ వివిఎస్ లక్ష్మణ్

*రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరుగురించి అవగాహన కలిగించడానికి వార్షిక పరుగు రెండవ ఎడిషన్*

**హైదరాబాద్, మార్చి 22, 2019: వైటథాన్** అనేది పిల్లలలో ప్రాణహాని కలిగించే ఒక కంటి కాన్సరయిన రెటినోబ్లాస్టోమాలో అత్యంత సాధారణ లక్షణాలలో ఒకటైన తెల్లని ప్రతిబింబంగురించిన అవగాహనను పెంచడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ప్రారంభించిన ఒక కార్యక్రమం. అవగాహనా పరుగు రెండవ ఎడిషన్ మే 19వ తేదీన వివిఎస్ లక్ష్మణ్ అధికారిక బ్రాండ్ అంబాసిడర్ గా నిర్వహించబడుతోంది. వైటథాన్ పరుగుద్వారా సేకరించిన నిధులు రెటినోబ్లాస్టోమా బాధాగ్రస్తులైన పేద పిల్లల చికిత్సకొరకు మరియు ఈ భయంకరమైన వ్యాధికి కొత్త చికిత్సా పద్ధతులను కనిపెట్టడానికి చేసే భవిష్యత్తు పరిశోధనలకు వనరులు సమీకరించడానికి వినియోగించబడతాయి. వైటథాన్ పరుగు ఈ సంవత్సరం మే 13-19 వరకూ నిర్వహించబడే వార్షిక ప్రపంచ రెటినోబ్లాస్టోమా అవగాహనా వారంలో ఒక భాగం. ఇండియన్ ప్రిమియర్ లీగ్ (ఐపిఎల్) సన్ రైజర్స్ హైదరాబాద్ టీం వైటథాన్ 2019 టీ-షర్ట్ ఆవిష్కరణకు హాజరవుతారని ఆశిస్తున్నారు.

కొన్ని కేసులలో జన్యువులో జన్మతః (పుట్టుకతో వచ్చినది) అసాధారణతతో రెటినోబ్లాస్టోమా ఇప్పుడు ప్రబలంగా ఉన్న అరుదైన కాన్సర్లలో ఒకటి. జన్యుపరమైన కేసులలో రెండు కళ్ళూ బాధకు గురవుతాయి. రెటినోబ్లాస్టోమా సర్వసాధారణంగా (90%) 3 ఏళ్ళలోపు పిల్లలను ప్రభావితం చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పిల్లల కంటి కాన్సరులో 20 నుంచి 25% భారతదేశంనుంచి ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 50% కేసులు ఆలస్యంగా గుర్తించడం మరియు అసమగ్ర చికిత్సలవలన ప్రాణాలు కోల్పోతారు. 18,000 జననాలలో ఈ వ్యాధి సంభవత 1. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 8000 నుంచి 10000 కొత్త కేసులను మనము చూస్తున్నాము.

వైటథాన్ 2019 అధికారిక బ్రాండ్ అంబాసిడర్ వివిఎస్ లక్ష్మణ్ "గత సంవత్సరం ఎల్విపిఇఐ 1147 రెటినోబ్లాస్టోమా కేసులకు వైటథాన్ ద్వారా సేకరించిన నిధులతో ఉచితంగా చికిత్సనందించింది. ఈ సంవత్సరం 5000కు పైగా పాల్గొనేవారిని ఆకర్షిస్తామని మేము ఆశిస్తున్నాము. అవగాహన సృష్టించడానికి మరియు నిధులు సమకూర్చడానికి సహాయపడటానికి ఉద్దేశించిన ఈ కారణ సంబంధిత పరుగుతో సంబంధం కలిగి ఉండటం పట్ల నేను ఎంతో ఆనందంగా ఉన్నాను. అవగాహన మరియు చికిత్స లేమివలన ఏ బిడ్డా కంటి కాన్సరుతో మరణించకూడదు" అన్నారు.

పరుగు శ్రేణులు మరియు రిజిస్ట్రేషన్ ఫీజు వివరాలు:

- ✓ 3కి సరదా పరుగు – ₹ 500
- ✓ 5కి (సమయానుగత పరుగు) – ₹ 750
- ✓ 10కి (సమయానుగత పరుగు) – ₹ 900

రిజిస్టర్ చేసుకోవడానికి https://www.ifinish.in/event_details/Whitathon_2019 లో లాగిన్ అవండి.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో కంటి కాన్సరు నిపుణులు మరియు ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ కాన్సర్ అధిపతి **డా స్వాతి కలికి** మాట్లాడుతూ "కేవలం భారతదేశంలోనే ప్రతి సంవత్సరం 1500 కొత్త పీడియాట్రిక్ రెటినోబ్లాస్టోమా కేసులు నివేదించబడుతున్నాయి. ఇది కాన్సర్ సంరక్షణా సామాజిక-ఆర్థిక భారాన్ని పెంచుతున్నది. గత దశాబ్దంలో ఎల్విపిఇఐ రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరున్న 2000కు పైగా రోగులకు చికిత్స చేసింది. ఈ రోగులలో 60 నుంచి 65% చికిత్స ఖర్చును భరించలేరు. పేదరోగి కుటుంబానికి అదనపు ఖర్చులేకుండా ఎల్విపిఇఐ రాయితీనిస్తున్నది. ప్రతి సంవత్సరం ఎల్విపిఇఐ 150 నుంచి 200 కొత్త కేసులకు చికిత్స చేస్తున్నది. ఇందులో 40% చివరి దశలలో ఉన్నాయి, 10% అంత్య దశలలో ఉన్నాయి. రెటినోబ్లాస్టోమా కంటికే పరిమితమై ఉన్నప్పుడు బిడ్డ జీవించే అవకాశాలు 90% పైననే ఉంటాయి. కంటి బయటికి కణితి వ్యాపిస్తే అవకాశాలు 70%కు తగ్గిపోతాయి. కణితి మెదడులోనికి వ్యాపిస్తే జీవించే అవకాశాలు చాలా బలహీనంగా ఉంటాయి. కణితిని త్వరగా గుర్తించగలిగితే రెటినోబ్లాస్టోమా నయం చేయవచ్చు" అన్నారు.

ఫొటోలలో బాగా ప్రస్ఫుటంగా ఉండే బిడ్డ కంటిలోని తెల్లని ప్రతిబింబం కంటి కాన్సరుకు ఒక చిహ్నం. తల్లితండ్రులు ఒక తెల్లని ప్రతిబింబం లేదా మెల్లను గమనిస్తే, రేటినోబ్లాస్టోమా కాదని నిరూపించేందుకు అత్యవసర కంటిపరీక్ష సిఫార్సు చేయబడుతుంది. త్వరిత నిర్ధారణ కెమోథెరపీ మరియు ఫోకల్ చికిత్సద్వారా కంటిని రక్షించడంలో సహాయపడగలుగుతుంది. తద్వారా బిడ్డ జీవితం, కన్ను మరియు దృష్టిని రక్షిస్తుంది.

తప్పనిసరి శిశువుల పరీక్షలలో వివరమైన కంటిపరీక్షను భాగంగా చేయవలసిన సమయం వచ్చింది. తల్లితండ్రులలో ఈ ప్రాణహాని కలిగించే ఈ వ్యాధిగురించిన అవగాహన పెంచవలసిన అవసరం ఉన్నది. త్వరితంగా గుర్తించగలిగితే ఈ వ్యాధి నయమవుతుంది. తగిన చికిత్సతో జీవితం, కన్ను మరియు దృష్టిని కాపాడవచ్చు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1987లో హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పధమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ

మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 180 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, హైదరాబాద్

ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org వెబ్-సైట్: www.lvpei.org